

నేటి నుంచి జిల్లా స్థాయి
జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతికమండలి, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి 30వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌ను ఈ నెల 24, 25 తేదీలలో కాకినాడలో గీతం ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు డిఇఓ డాక్టర్ సుభద్ర బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్న 267 ప్రాజెక్టులు ఈ జిల్లా స్థాయి ప్రాజెక్టుల పోటీలలో పాల్గొంటున్నాయన్నారు. విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడానికి, పర్యావరణం పై స్పృహను పెంపొందించడానికి బాలల సైన్స్ కాంగ్రెస్ సహకరిస్తుందని తెలిపారు. వివరాలకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయ కర్త కేసరి శ్రీనివాసరావును సంప్రదించాలన్నారు.

పటిష్ట ప్రణాళికతో ఓటర్ల జాబితా

- జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు భాస్కర్

ప్రజాశక్తి - కాకినాడ

ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన దోషరహిత ఓటర్ల జాబితాల రూపకల్పన ప్రక్రియలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఇఆర్‌ఒలు) పటిష్ట ప్రణాళికతో వ్యవహరించాలని జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు రాష్ట్ర కళాశాల విద్య కమిషనర్ డాక్టర్ పి.భాస్కర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ వివేకానంద సమావేశ మందిరంలో జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్‌ఒ కె.శ్రీధర్‌రెడ్డిలతో కలిసి ఆయన జిల్లాకు సంబంధించి ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్)-2023 కార్యకలాపాలపై ఈఆర్‌ఒలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి అభిప్రాయాలు, సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాటా్లడుతూ ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణలో క్షేత్రస్థాయి లోని బూత్ స్థాయి అధికారులు బీఎల్‌వోలు అప్రమత్తతతో పని చేయడం ద్వారా దోషరహిత ఓటర్ల జాబితాలను రూపొందించవచ్చన్నారు. ఈ నేపథ్యంలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు బీఎల్‌వోలకు మార్గదర్శకంగా ఎప్పటికప్పుడు పురో గతిని సమీక్షించాలని సూచించారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్)-2023లో భాగంగా ఈ ఏడాది నవంబర్ 9న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించారని, ప్రస్తుతం దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణ జరుగుతోందన్నారు. 2023, జనవరి 5న తుది జాబితాను ప్రచురిం చనున్న నేపథ్యంలో దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం, ప్రచురణ ఈ మూడు దశల్లోనూ అధి కారులు అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. అర్హత ఉన్న18-19 ఏళ్ల యువతీ యువకులను ఓటర్ల జాబితాలో చేర్చేందుకు క్షేత్రస్థాయిలో కృషిచేయాలని స్పష్టం చేశారు. ఎలక్టోరల్ పాపులేషన్ (ఈపీ) నిష్పత్తిని పెంచాలని, ఇందుకు పోలింగ్ స్టేషన్ల వారీగా సమీక్షించాలన్నారు. రాజ కీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏ)లను నియమించాలని మండలస్థాయిలో బీఎల్‌వో, బీఎల్ఏలతో సమన్వయ సమావేశాలు నిర్వహిం చడం ద్వారా ఓటర్ల జాబితాల రూపకల్పనలో మెరుగైన ఫలితాలు ఉంటా యన్నానరు. జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ఆర్)-2023లో భాగంగా ఈ ఏడాది డిసెంబర్ 26 నాటికి క్లెయిమ్‌లు, అభ్యంతరాలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఓటర్ల జాబితా జిల్లా పరిశీలకులు సమీక్షా సమావేశంలో చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొని స్వచ్ఛమైన, దోషరహిత జాబితాల రూపకల్పనకు కృషి చేయనున్నట్లు ఇన్‌ఛార్జ్ కలెక్టర్ తెలిపారు. సమావేశంలో కాకినాడ, పెద్దాపురం ఆర్‌డీవోలు బీవీ రమణ, జె.సీతారామారావు, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరమణి, కాకినాడ సెజ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.మనోరమ, కాకినాడ కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ఎం.జగ న్నాథం, రాజకీయ పార్టీల ప్రతినిధులు గదులు సాయిబాబు (టిడిపి), గట్టి సత్యనారాయణ (బిజెపి), సబ్బారపు అప్పారావు (బీఎస్‌పీ), ఆకుల వెంకట రమణ (కాంగ్రెస్) తదితరులు హాజరయ్యారు.


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్

రబీకి 30 నుంచి సాగునీటి విడుదల

జిల్లా నీటిపారుదల సలహామండలి సమావేశంలో మంత్రులు వేణు, వనిత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

జిల్లాలో రబీ సాగుకు సంబంధించి ఈ నెల 30 నుంచి కాలువలకు సాగునీటిని విడుదల చేస్తామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, హోం మంత్రి తానేటి వనిత తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశం కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, ఎంపీ మార్గాని భరత్‌రామ్, ఎంఎల్‌సి చిక్కాల రామచంద్రరావు, ఎంఎల్‌ఏలు జక్కంపూడి రాజా, జి.శ్రీనివాసనాయుడు, జిల్లా అగ్రి అడ్వయిజరీ బోర్డు చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా జిల్లాలో ఖరీఫ్ పంటకు జూన్ 1 నుంచి సిఎం ఆదేశాల మేరకు సాగునీటిని విడుదల చేశామన్నారు. దీని వల్ల తుపానుల నుంచి పంటలను రక్షించుకోగలిగామన్నారు. ఏడాదిలో మూడు పంటలు పండించాలనే లక్ష్యంతో రెండో పంట రబీకి ఈ నెల 30 నుంచి కాటన్ బ్యారేజ్ ద్వారా 71,711 ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందిస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆర్‌బికెల్లో వ్యవసాయ సలహా మండలి సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. విత్తు నుంచి విక్రయం వరకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు భరోసాను కల్పిస్తుందన్నారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులు నష్టపోకుండా గిట్టు బాటుధరను అందించేందుకు ముఖ్యమంత్రి నూతన విధానాన్ని ప్రవేశ పెట్టారన్నారు. సాగునీటి సరఫరాలో ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపి పరిష్కరిస్తామన్నారు. కాలువల ద్వారా సాగు నీరు సక్ర మంగా సరఫరా అయ్యేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకొని తూడు తొలగించాలని అధికారు లకు సూచించారు. హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ సకాలంలో సాగు, తాగు నీరు అందించేందుకు ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం ఎంతో మేలుచేస్తుందన్నారు. రైతులందరూ వ్యవసాయాన్ని పండుగలా చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. తాళ్లపూడి మండలం తిరుగుడు మెట్ట వద్ద నున్న కొవ్వాడ కాల్వ ముంపు పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సూచించారు. కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ సాగు నీటిని పూర్తి స్థాయిలో రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయకట్టు పరిధిలో ఉన్న ప్రతి సెంటు భూమికి సాగునీరందించే లక్ష్యంతో ఉన్నామన్నారు. నారుమడి, విత్తనాలు ఎరువులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. జడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణగోపాలరావు మాట్లాడుతూ ప్రస్తుతం గోదావరి నదిలో రబీ అవసరాలకు సంబంధించి 101 టిఎంసిల నీరు ఉందన్నారు. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో నీటి ఎద్దడిని అధిగమించేందుకు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఎంపీ భరత్ మాట్లాడుతూ రైతు ఆర్థికాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తుందన్నారు. ఎంఎల్ఏ రాజా మాట్లాడుతూ తొర్రిగడ్డ లిఫ్టు ఇరిగేషన్ కింద 1,560 ఎకరాలు సాగు జరుగుతుందన్నారు. ఎత్తిపోతల పథకం అభివృద్ధికి రూ.22కోట్లు మంజూరైనా ఇప్పటి వరకు 30శాతం పనులు కూడా జరగలేదన్నారు. ఇరిగేషన్ అధికారులు దీనిపై దృష్టి పెట్టాలన్నారు. నిడదవోలు ఎంఎల్ఏ జి.శ్రీనివాసనాయుడు మాట్లా డుతూ నియోజకవర్గంలో ఖరీఫ్‌కు సకాలంలో నీటిని అందించడంతో పంటలు బాగా పండాయన్నారు. రబీలోనూ ఇదే ఒరవడిని కొనసాగించాలన్నారు. గుర్రపుడెక్క తొలగింపునకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఎల్‌సి చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ రబీకి సాగునీరందించే క్రమంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కాలువల్లో గుర్రపుడెక్క తొలగించే ప్రక్రియను ముందుగానే చేపట్టాల న్నారు. ఇరిగేషన్ ఎస్ఇ కె.నరసింహమూర్తి మాట్లాడుతూ కాటన్ బ్యారేజ్ ద్వారా జిల్లాలో 71,711 ఎకరాల ఆయకట్టుకు నీరు అందిస్తా మన్నారు. ఖరీఫ్‌లో జిల్లాలో 3,33,553 ఎకరా లకు 3,07,456 ఎకరాలకు సాగు నీటిని అందించామన్నారు. ఈ సమావేశంలో వైసిపి రూరల్ కో-ఆర్డినేటర్ చందనవాగేశ్వర్, జిల్లా అగ్రి ఎడ్వయిజరీ బోర్డు చైర్మన్ బూరుగుపల్లి సుబ్బా రావు, పిఐపిఎల్ ఎంసి సర్కిల్ ఎస్ఇ బి.ఏసుపాదం, ఇఇ డివి.రామగోపాల్, కె.విద్యాధర రావు, కొవ్వూరు ఎఎంసి చైర్మన్ వి.శ్రీనివాస్, వ్యవసాయ శాఖ జెడి ఎస్.మాధవరావు, జలవనరుల శాఖ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వేణుగోపాలకృష్ణ

మురుగునీటి పారుదలకు చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి- తాళ్ళరేవు

జాతీయ రహదారి 216 విస్తరణ పనుల్లో భాగంగా పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ మేరకు తాళ్ళరేవు పరదేశమ్మ వారి పేట వీధి అప్రోచ్ రోడ్డును కనెక్ట్ చేసే కల్వర్టు నిర్మాణాన్ని బుధవారం చేపట్టారు. దీనికి సంబం ధించి రోడ్డు కింద నాలుగు తూరలు ఏర్పాటు చేసి కల్వర్టు నిర్మిస్తున్నారు. అయితే తాళ్లరేవు పరదేశమ్మ వారి పేట, మెయిన్ రోడ్డు నుంచి వచ్చే వృథా మురుగునీరు ఈ కల్వర్టు ద్వారానే బయటకు వెళ్లాల్సి ఉంది. ఈ ప్రాంతాల మురుగునీరు 216 జాతీయ రహదారి కింద ఉన్న పంట కాలువ తూరలకు కనెక్ట్ చేసి మురుగునీరు వదులుతున్నారు. దీనివల్ల వంటకాలువ నీరు కలుషితం అవుతోందని, అంతేకాకుండా చిన్న బొడ్డు వెంకటయ్య పాలెంలో ఉన్న తాగునీటి పథకానికి ఈ పంటకాలవ నీరే వాడు తున్నారని ఆ ప్రాంత నాయకులు, ప్రజలు మురుగునీరు పంట కాలువలోకి రాకుండా కట్టడి చేయాలని చేయాలని ఎన్నోసార్లు అధికారులకు విన్నవించారు. ప్రస్తుతం నిర్మిస్తున్న కల్వర్టు ద్వారా మురుగునీరు నేరుగా గుడ్డి వాని తూము సెంటర్ కాలువకు కనెక్ట్ చేస్తే పంట కాలువకు మరుగు నీరు వెళ్లే అవకాశం ఉండదంటున్నారు. ఈ విధంగా చేయాలంటే పరదేశమ్మ వారి పేట వీధి నుంచి పెట్రోల్ బంక్ వరకు ఉన్న లేఅవుట్లు, ప్రైవేట్ స్థలాల వారు, స్థలాల నిర్మాణంలో మూసివేసిన మురుగు నీటి కాలువలు తెరిస్తేనే గాని ఈ ఇబ్బంది తొలగదంటున్నారు. ఇప్పటికైనా లేఔట్లు, ప్రైవేట్ స్థలాల వారు ఆయ స్థలాలకు ఎదురుగా తూరలు ఏర్పాటు చేసి మురుగునీరు గుడ్డువాని తూము సెంటర్ వరకు ప్రయాణించేలా కృషి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.


తాళ్లరేవు పరదేశమ్మ పేట వీధికి కల్వర్టు నిర్మిస్తున్న ఎన్.హెచ్. సిబ్బంది

లోకేష్‌తో నవీన్ భేటీ


లోకేష్‌ను కలిసిన కాకినాడ పార్లమెంట్ ఇంచార్జ్ నవీన్, పలు జిల్లాల నాయకులు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళగిరిలోని ఆయన నివాసంలో రాష్ట్రంలోని ముఖ్య యువ నేతలతో భేటీ అయ్యారు. కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్‌తో పలు అంశాలపై చర్చించారు. నియోజవర్గంలోని గోకవరం మండలం పాదయాత్ర పై ఆరా తీశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ వచ్చే ఏడాది జనవరిలో లోకేష్ చేపట్టనున్న పాదయాత్ర తదితర అంశాల గురించి చర్చించామని, జగ్గంపేట నియోజకవర్గంలో చేస్తున్న పాదయాత్ర, వివిధ కార్యక్రమాల గురించి లోకేష్‌కు వివరించానని తెలియజేశారు. ఓటరు జాబితా వేరిఫికేషన్, నియోజవర్గంలో ప్రజా సమస్యలు పరిష్కారం తదితర విషయా లను ఆయనకు వివరించారు. జనవరిలో చేపట్టే పాదయాత్రలో యువత అంతా తమ వెంటే ఉంటామని లోకేష్‌తో నవీన్ అన్నారు. వీటిపై స్పందించిన నారా లోకేష్ మాట్లాడుతూ పార్టీ కోసం పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. 2024లో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేయడమే మన ముందున్న లక్ష్యమని లోకేష్ తెలిపారని ఈ సందర్భంగా నవీన్ తెలిపారు.


కమిషనర్ కు చెప్పిన అందజేస్తున్నజిఎం మొనిదీప్, రంజిత్ కుమార్

కెనాల్ సుందరీకరణకు 'జిఆర్‌టి గ్రాండ్' రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

మిషన్ క్లీన్ ఫర్ కష్ణ, గోదావరి కెనాల్స్‌లో భాగంగా ప్రతిపాదించిన సుందరీకరణకు జీఆర్‌టీ గ్రాండ్ హెూటల్స్ యాజ మాన్యం తమ సి ఎస్ ఆర్ నిధుల ద్వారా లక్ష రూపాయలు ప్రకటిం చింది. ఈ మేరకు జీఆర్‌టీ గ్రాండ్ జనరల్ మేనేజర్ మొనిదీప్ జాస్ సంస్థ తరుపున రూ.లక్ష చెక్కును బుధవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ కె.రమేష్‌కు అందజేశారు.. ఈ సొమ్మును కెనాల్ ప్రాంగణ సుందరీకరణకు వినియోగించాలని ఆయన కమిషనర్‌ను కోరారు. జీఆర్‌టీ సంస్థ ఇచ్చిన నిధులతో ఆ ప్రాంత అభివద్ధికి వినియోగస్తామని కమిషనర్ రమేష్ తెలిపారు. కార్యక్రమంలో సంస్థ చీఫ్ ఇంజనీర్ రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

కాజ్‌వే నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం వికె రాయపురంలో సత్యవరపు పేట వద్ద ఏలేరు కాలువపై రూ.6.65 లక్షలతో నిర్మించనున్న నూతన తాత్కాలిక వంతెన నిర్మాణ పనులకు రాష్ట్ర హౌసింగ్ బోర్డు చైర్మన్, పెద్దాపురం నియోజ కవర్గం వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబు బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరితగతన ఈ కాజ్‌వే పనులు పూర్తి చేసి ప్రజలకు అప్పగించ నున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, ఎంపిడిఒ డిశ్రీలలిత, ఉప సర్పంచ్ గొల్లపల్లి సర్వేశ్వరరావు, వైసీపీ జిల్లా కార్యదర్శి తలారి దొరబాబు, సొసైటీ అధ్యక్షుడు ఊటా వాసు,గ్రామ కార్యదర్శి శ్రీహరి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విజ్ఞాన దాయకంగా వైజ్ఞానిక ప్రదర్శనలు

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక బచ్చు ఫౌండేషన్ హైస్కూల్లో పాఠశాల స్థాయి సైన్స్ ఫెస్ట్‌ను బుధవారం ఎంఇఒ వై.శివ రామకృష్ణయ్య ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రాజెక్టులు విజ్ఞానదాయకంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ఆచార్య పివి అరుణాచలం స్మారక అవార్డు గ్రహీత హెచ్ఎం తోటకూర సాయి రామ కృష్ణను ఎంఇఒ శివ రామకృష్ణయ్య సత్కరించారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ చంద లాడ శ్రీనివాసరావు, సభ్యులు సప్పా ఆదినారాయణరావు, వ్యాయామ ఉపాధ్యాయులు తాళ్లూరి వైకుంఠం, సైన్స్ టీచర్లు ఏ.ఎల్.వి.కుమారి, కే.శ్రీనివాస్, విహెచ్ లక్ష్మి దుర్గ, సిహెచ్ భద్ర, జి.బాల శైలజ, శేషారత్నం, వి.రాజు, జి.గోవిందు, కె.అరుణ, కెవివి సత్యనారాయణ, శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎంఇఒ శివ రామకష్ణయ్యను పాఠశాల కమిటీ తరపున సత్కరించారు. **ఏలేశ్వరం** మండలంలోని తిరుమాలి జడ్‌పి హైస్కూల్లో విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలను యుటిఎఫ్ జిల్లా నాయకుడు తూమురౌతు శ్రీనివాసరావు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ పోటీల్లో ఐదు ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేసి వారిని మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు పంపడం జరుగుతుంది అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎస్‌జె లక్ష్మణరావు, ఉపాధ్యాయులు బూర్ల ప్రసాద్, వెంకటరమణ, శేఖర్, ప్రసాద్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు. **కరప** నక్కా సూర్యనారాయణ మూర్తి జడ్పీ హైస్కూల్‌లో హెచ్ఎం యు లీలా మనోహర్ ఆధ్వర్యంలో విద్యార్థులు విద్య వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను గ్రామ సర్పంచ్ ఎస్.ఆశాజ్యోతి స్కూల్ చైర్మన్ శ్రీపాదం రమాదేవి, జాస్మిన్, మురళి బాబు, సుదర్శన్, కృష్ణవేణి, సుధాకర్‌బాబు, రాజేశ్వరి, శ్రీరామ చంద్రమూర్తి, సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


సామర్లకోటలో ఎగ్జిబిషన్ సందర్శించిన ఎంఇఒ శివరామకష్ణయ్య


ఏలేశ్వరంలో విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన


ఎస్‌పి రవీంద్రనాథ్‌బాబు నుంచి ప్రశంసా పత్రాలు అందుకున్న పోలీసు అధికారులు

పోలీసు అధికారులకు డిజిపి ప్రశంసాపత్రాలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సందర్భంగా భీమవరంలో ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసి విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబరిచిన జిల్లా పోలీసు అధికారులకు రాష్ట్ర డిజిపి కె.వి రాజేంద్రనాథ్‌రెడ్డి పంపించిన ప్రశంస పత్రాలను బుధవారం జిల్లా పోలీస్ కార్యాల యంలో ఎస్పీ రవీంద్రనాథ్ బాబు అందజేశారు.అడిషనల్ ఎస్‌పి పి.శ్రీనివాస్, ఎఎస్‌పి(రిజర్వు) బి సత్యనారాయణ, కాకినాడ డిఎస్‌పి పి.మురళి కృష్ణారెడ్డి ఈ ప్రశంస పత్రాలు అందుకున్న వారిలో ఉన్నారు. అనంతరం పలువురు పోలీస్ అధికారులు ప్రశంస పత్రాలు అందుకున్న పోలీస్ అధికారులను అభినందించారు.

టెన్నిస్ విజేతకు ఎస్‌పి అభినందన

ఈ నెల15 నుంచి 18 వరకు ఢిల్లీలోని ఆర్కే కన్నా క్రీడా స్టేడి యంలో సిఆర్‌పిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 23వ ఆలిండియా పోలీస్ లాండ్ టెన్నిస్ పోటీల్లో వెండి పథకం సాధించిన కాకినాడకు అడిషనల్ ఎస్‌పి (ఆర్మ్‌డ్ రిజర్వ్) సత్యనారాయణను ఎస్‌పి అభినందించారు.

హోంగార్డ్ కుటుంబానికి చెక్కు అందజేత

కాకినాడ కార్పొరేషన్ : క్యాన్సర్ వ్యాధితో మరణించిన హెూంగార్డ్ ధర్మ తేజ భార్య భారతికి కాకినాడ జిల్లా హెూంగార్డ్స్ ఒకరోజు విరాళంగా ఇచ్చిన మొత్తం రూ.4,54,400 చెక్కు ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు శుక్రవారం అందజేశారు. డిప్యూటేషన్‌పై పనిచేస్తూ మరణించిన హెూంగార్డ్ ఎం నాగేశ్వరరావు భార్యకు, మార్చిలో రిటైరయిన హెూంగార్డ్ కుటుంబరావు కుటుంబానికి ఎస్‌పి చెక్కులు అందజేశారు.

26న వాహనాలకు వేలం

కాకినాడ కార్పొరేషన్ : నాటు సారా, ఇతర ఎక్సైజ్ కేసులో పట్టుబడిన 74 వాహనాలను ఈనెల 26వ తేదీన కాకినాడ ఏఆర్ పెరేడ్ గ్రౌండ్స్ నందు ఉదయం 8 గంటలకు వేలంపాటి నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు.

నేటి నుంచి చట్టాలపై అవగాహన సదస్సులు

కాకినాడ కార్పొరేషన్ : ర్యాగింగ్ చట్టం, ఈవ్ టీజింగ్, మాదక ద్రవ్యాలు దుర్వినియోగంపై ఈ నెల 24 నుంచి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

27న కాంట్రాక్ట్ లెక్చరర్ల రాష్ట్ర సదస్సు

ఏలేశ్వరం : ప్రభుత్వ కళాశాలలో రెండు దశాబ్దాలుగా కాంట్రాక్టు లెక్చరర్లుగా పనిచేస్తున్న అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 27న విజయవాడలో జరిగే రాష్ట్ర సదస్సు విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గొర్ల మాణిక్యం కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం సంఘం జిల్లా నాయకులు పెనుమాల రామకష్ణ, యు లక్ష్మణ్, ముచ్చర్ల శ్రీనివాసరావు, పాలకుర్తి కుమార్, మురుకుర్తి సత్యనారాయణ, డి మోహన్, పి మంగతాయారులతో కలిసి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో కాంటాక్ట్ లెక్చరర్లను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. లెక్చరర్ల సమస్యపై చర్చించేందుకు జరిగే సదస్సుకు వివిధ పార్టీల నాయకులు సామాజిక వ్యక్తులు మేధావులు వేత్తలు మేధావులు హాజరుకానున్నారన్నారు. దీన్ని విజయవంతం చేయాలని కోరారు.


సచివాలయ వ్యవస్థతో మెరుగైన సేవలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నవరత్న పథకాల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందిం చడంలో సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు కీలకమని కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అన్నారు. స్థానిక డి-కన్వెన్షన్‌లో బుధవారం కాకినాడలోని సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లతో ఎంఎల్ఎ సమావేశం ఏర్పాటు చేశారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందాలన్న సీఎం ఆదేశాలకు అనుగుణంగా సచివాలయ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. కొత్త పింఛన్లకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక, గహనిర్మాణం, ఇతర అంశాలపై మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నవరత్నాలు, పేదలందరికీ ఇళ్ల పథకంలో కాకినాడ నియోజకవర్గ ప్రజల కోసం స్థల కేటాయింపు, మౌళిక సదుపాయాల కోసం రూ.800 కోట్లు వరకు ఖర్చు చేశామన్నారు. గడచిన మూడేళ్ళలో వివిధ ప్రభుత్వ పథకాలు ద్వారా రూ. 630 కోట్లు ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. కమిషనర్ కె.రమేష్ మాట్లాడుతూ కాకినాడ కార్పొరేషన్ పరిధిలో దాదాపు 800 మందికి పైగా సచివాలయ ఉద్యోగులు, సుమారు 1900 మంది వాలంటీర్లు ఉన్నారన్నారు అమ్మ ఒడి, చేదోడు, వాహన మిత్ర వంటి దాదాపు 17 సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని, ఆయా పథకాలను అర్హులకు అందేలా ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. సమావేశంలో ఎడిసి సీహెచ్ నాగనరసింహారావు, కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, తహశీల్దార్ వై.హెచ్ఎస్ సతీష్, ఎంఎస్ఒ మురళీకష్ణ, ఇఇ ఎం.వెంకట్రావు, ఎంహెచ్ఒ డాక్టర్ పృథ్వీచరణ్, టీపీఆర్వో మానే కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ చంద్రశేఖరరెడ్డి

కార్టూ'నిజం'



వర్షంతో రైతులకు తప్పని ఇక్కట్లు


కాకినాడలో జలమయమైన ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద లోతట్టు ప్రాంతం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

వాయుగుండం ప్రభావంతో మంగళవారం అర్ధరాత్రి మండల పరిధిలో జోరుగా వర్షం కురిసింది. దాంతో వరి పంట పనలపై వున్న రైతులు, ధాన్యం మసూళ్లు పూర్తిచేసుకుని కొనుగోలు కేంద్రాలకు తరలించుటకు పొలాల్లోనూ, రోడ్లపైన ప్లాస్టిక్ బరకాలు వేసి భద్రపర్చిన ధాన్యం రాశులపై రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఉదయం వేకువ జామున రైతులు పొలాల వద్దకు ధాన్యం రాశుల వద్దకు చేరుకుని మళ్లలో నిల్చిపోయిన వర్షం నీరును కిందికి తొలగించే ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ పంట చేతికి అందే సమయంలో రాత్రి తెల్లవారూ రైతులు కంటి మీద కునుకు లేకుండా, వర్షంతో ధాన్యం ఏమవుతుందోనని కాపాల కాశామని వేదన వ్యక్తం చేశారు. సామర్లకోటలో సుమారు 4.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోద యింది. బుధవారం మద్యాహ్నం ఒంటి గంట వరకూ వాతావరణం చల్లగానే ఉండి చిరుజల్లులు పడ్డాయి. మధ్యాహ్నం నుండి కొంత సేపు ఎండ కాయడంతో రైతులు తేలికగా ఊపిరి పీల్చుకుని ధాన్యం రాశులను ఎండబెట్టే ప్రక్రియను చేపట్టారు. భీమవరం వద్ద సుమారు 12 ఎకరాలు పనలపై ఉన్న వరి పంట తడిసింది.

వర్షం వల్ల ఇబ్బంది లేదు: ఎఒ పవిత్ర

కాగా ఈ వర్షం వల్ల వరి పంటలకు ఎటువంటి ముప్పులేదని మండల వ్యవసాయాధికారి పి పవిత్ర చెప్పారు. బుధవారం పనలపై తడిసిన వరి పంటను మండలంలోని నవర గ్రామంలో పర్యటించి పరిశీలించారు. మొలక రాకుండా వరి పనలపై 5కిలోల ఉప్పు 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చెయ్యాలని ఎవో పవిత్ర రైతులకు సూచించారు. పనలు తిరగేసి ఆరబెట్టు కోవాలని సూచించారు. నూర్చి ఆరబెట్టి తార్పాలిన్ కప్పిన ధాన్యం తేమ శాతం పరీక్షించగా 15.7 శాతం వచ్చినట్లు చెప్పారు. 17 శాతం కన్నా తక్కువ తేమ శాతం ఉండడం వల్ల రైతులకు ఎటువంటి ఇబ్బంది లేదని వివరించారు.


వేట్లపాలెంలో ధాన్యం రాశుల వద్ద నీటిని కిందికి వెళ్లేలా చేస్తున్న రైతు

లోతట్టు ప్రాంతాలు జలమయం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ జిల్లాలో వాతావరణం పూర్తిస్థాయిలో మారిపోయింది. వాయు గుండం ప్రభావంతో మంగళవారం సాయంత్రం నుంచి కాకినాడ పరిసర ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం కాకినాడ జిల్లాపై పడడంతో వర్షంతో పాటుగా, చలి తీవ్రత పూర్తిగా పెరిగింది. కాకినాడ నుంచి ఉప్పాడ తీరంలో అలల తాకిడితో తీవ్ర ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఎడతెరిపి లేకుండా పోతున్న వర్షానికి కాకినాడ నగరంలోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అవడంతో పాటు, పూరిళ్లలోకి మురుగునీరు చేరుంది. మరోసారి పారిశుధ్య నిర్వహణ ఏ మాత్రం జరుగుతోందో తేట తెల్లమైంది.

కాలు కోల్పోయిన వ్యక్తికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కాకినాడరూరల్

కాకినాడ జిల్లా తొండంగి మండలం పాతఒంటిమామిడి గ్రామానికి చెందిన మల్లేష్ అనే వ్యక్తి స్థానికంగా ఉన్న హేచరీలో సెక్యూరిటీగా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల ఒక ప్రమాదంలో మల్లేష్ కుడికాలు మోకాలిపై వరకు తొలగించడంతో మంచానికి పరిమితమయ్యాడు. ఇంటి పెద్ద అంగవైకల్యానికి గురికావడంతో అతని భార్య, కూతురు, కొడుకుతో దిక్కుతోచని స్థితిలో పడ్డారు. కాలు కోల్పోయిన మల్లేష్ కు ఆర్టిఫిషియల్ లెగ్ అమర్చడం వల్ల మరల తన పనులు తాను చేసుకోవచ్చని డాక్టర్లు తెలిపారు. విషయం తెలిసిన ఎస్.బి.సి, కెబిసి విద్యాసంస్థల అధినేత ప్రవీణ్ చక్రవర్తి మల్లేష్ వైద్యం నిమిత్తం రూ.25వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లేష్ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. తమను ఆదుకున్న ఎస్.బి.సి, కెబిసి విద్యాసంస్థల అధినేత ప్రవీణ్ చక్రవర్తికి బాధిత మల్లేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



ప్రమాదంలో కాలు కోల్పోయిన మల్లేష్



సంతాపసభలో మాట్లాడుతున్న కళాశాల చైర్మన్ జనార్ధనరావు

శ్రీనివాసరావు మృతి తీరని లోటు

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగి ఫార్మసీ కళాశాల డైరెక్టర్,వాసవీ క్లబ్ ప్రతినిధి గుండు శ్రీనివాసరావు మృతి తీరని లోటని కళాశాల చైర్మన్ దున్న జనార్ధనరావు, కళాశాల సెక్రటరీ పి.కనకరాజు అన్నారు. కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ భవాని అధ్యక్షతన నిర్వహించిన సంతాప సభలో వీరు మాట్లాడుతూ శ్రీనవాసరావు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు ర్యాలి సత్య నారాయణ, పి.నాగమణి, ఫార్మసీ కౌన్సిల్ సభ్యులు గోపి, యోగేష్, జి.పి.టి.అసిస్టెంట్ ప్రొఫెసర్ మధు, పి.ప్రవల్లిక, డి.బాబీ,స్థానికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేద బాలలకు అలయన్స్ అండ

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

నిరుపేద బాలలకు అలయన్స్ క్లబ్ అండగా ఉంటుందని అలయన్స్ క్లబ్స్ గవర్నర్ కొవ్వూరి మునిరెడ్డి, అసోసియేషన్ ఆఫ్ అల యన్స్ క్లబ్స్ ఇంటర్నే షనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, వైస్ గవర్నర్ వనుం శ్రీనివాసరావులు అన్నారు. అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో బుధవారం క్లబ్ కార్యదర్శి వనుం ఉపేంద్రనాథ్ అధ్యక్షతన క్లబ్ సభ్యులు మద్దా వికాష్, స్వాతిల కుమార్తె యశ్విక జన్మదిన వేడుకలను స్థానిక వెంకట్ నగర్ పరివర్తన వసతి గృహంలో చిన్నారుల మధ్య నిర్వహించారు. ఈసందర్భంగా 50 మంది చిన్నారులకు అవసరమైన దుప్పట్లు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ కె సతీష్, కిషోర్, హన్విక, క్లబ్ సభ్యులు పెంకే గోవిందరాజు, శ్రీరాములు, కట్టా జగన్ పాల్గొన్నారు.

'ప్రతి కుటుంబంపై ఏడాదికి రూ.లక్ష బాదుడు'

ప్రజాశక్తి-రాజోలు

వైసిపి ప్రభుత్వ పాలనలో అన్నిరకాల సేవలు, వస్తువుల ధరలు, పన్నుల పెంపుతో ఒక్కో కుటుంబంపై రూ.లక్ష వరకూ ప్రభుత్వం బాదుతుందని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ల వెంకటరమణ అన్నారు. బుధవారం రాజోలులో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం జగన్ సంక్షేమ పథకాల మాటున దోచుకోవడం, దాచుకోవడమే తప్ప ప్రజలకు చేసిందేమి లేదన్నారు. విద్యుత్, ఆర్‌టిసి ఛార్జీలు, పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలను పెంచి సామాన్యులపై భారం మోపారన్నారు. ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలను కోరారు.

చంద్రబాబును కలిసిన బండారు

ప్రజాశక్తి - కొత్తపేట

మంగళగిరిలో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును ఆ పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు సత్యానందరావు కలిశారు. నియోజకవర్గ పరిస్థితులను వివరించి, భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఆయనకు పలు సూచనలు చేశారు. పనితీరు బాగుందని మరింత ఉత్సాహంగా పని చేయాలని సూచించారు. నియోజకవర్గంలో టిడిపి గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని సత్యానందరావు చంద్రబాబుకు తెలిపారు.

టిడిపి నేతపై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి, కోటనందూరు

తుని పట్టణంలో నివాసముంటున్న టిడిపి నేత పోలనాటి శేషగిరిరావు పై ఈనెల 17న దాడి చేసిన వ్యక్తి బుధవారం తుని పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మురళీమోహన్ ఎదుట లొంగిపోయినట్లు జిల్లా ఎస్పీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) పి.శ్రీనివాస్ తెలిపారు. విశాఖ పట్నం జిల్లా ఆరిలోవకు చెందిన నిందితుడు చంద్రశేఖర్‌ను ఈ మేరకు ఎస్ఐ అరెస్టు చేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ ఎం.రవీంద్రనాథ్ బాబు ఆదేశాల మేరకు పెద్దాపురం ఇన్చార్జి డిఎస్పీ ఎస్.మురళీమోహన్ నేతృత్వంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తులో సిసి ఫుటేజ్ లో వచ్చిన ఆధారాల ప్రకారం నిందితుడిని గుర్తించామన్నారు. విశాఖపట్నం ఆరిలోవ పెద్ద గదులు ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి గురువుగా చలామణి అవుతూ ఉంటాడని నిందితుడు చంద్రశేఖర్ ఆ గురువు వద్ద శిష్యరికం చేస్తూ మిగతా శిష్యులతో కలిసి ఇతర ప్రాంతాలకు కూడా వెళ్లి పూజలు చేస్తూ ఉంటారన్నారు. అలా పూజలు ద్వారా పరిచయం మైన అనకాపల్లి జిల్లా నామవరం వాస్తవ్యుడు ప్రస్తుతం పాయకరావుపేటలో ఉంటున్న ఒక రిటైర్డ్ ఉద్యోగి ఇంట్లో ఉంటూ అప్పుడప్పుడు వచ్చి తుని, పాయకరావుపేట, నామవరం పరిసర ప్రాంతాల్లో పూజలు చేసి వెళుతూ ఉండేవాడన్నారు. తన గురువు ఆదేశాల మేరకు చంద్రశేఖర్ దాడి చేసినట్లు తెలిపారు. భవానీ మాల, ముఖానికి మాస్కు ధరించి తుని సమితి ఆఫీస్ వీధిలో ఉన్న పోలనాటి శేషగిరిరావు ఇంటి లోపల ఆవరణలోనికి వెళ్లి బిక్ష అడిగి, బియ్యం వేస్తుండగా కత్తితో దాడి చేసి చంద్రశేఖర్ పారిపోయాడన్నారు. అక్కడే పడిపోయిన కత్తిని పోలనాటి శేషగిరిరావు తీసుకుని వెంటపడి వీధి చివరి వరకు వెళ్లి చంద్రశేఖర్ మోటార్ సైకిల్‌పై పారిపోతుండగా అదే కత్తితో దాడి చేయగా అతనికి కూడా చిప్పపై రక్తపు గాయం అయిందని తెలిపారు. పోలీసులు తనకోసం బందాలుగా వెతుకున్న విషయం తెలుసుకుని బుధవారం మధ్యాహ్నం సమయంలో చంద్రశేఖర్ తనకు తానుగా లొంగిపోయినట్లు వివరించారు. కేసును పూర్తిస్థాయి దర్యాప్తు చేయాల్సి ఉందన్నారు.



నిందితుడి వివరాలు తెలియజేస్తున్న ఏడిషనల్ ఎస్పీ శ్రీనివాస్

ఓడీల ముద్రణలో తప్పిదంపై కమిటీ నివేదిక

జెఎన్‌టియుకె రిజిస్ట్రార్‌కు అందజేత

ప్రజాశక్తి కాకినాడ

జెఎన్‌టియుకెలో విద్యార్థుల ఒరిజినల్ డిగ్రీ (ఓడి)ల ముద్రణలో జరిగిన తప్పిదంపై ఉపకులపతి జివిఆర్.ప్రసాదరాజు నియమించిన కమిటీ బుధవారం తనకు నివేదికను సమర్పించిందని రిజిస్ట్రార్ ప్రొ. ఎల్. సుమలత ప్రకటనలో తెలిపారు. కమిటీ నివేదికలో ఒరిజినల్ డిగ్రీ (ఓడి)లకు ఆర్-13, ఆర్-16 రెగ్యులేషన్స్‌కు చెందిన విద్యార్థులు ఒకేసారి దరఖాస్తు చేయడంతో మొత్తం 997 ఓడిలను ప్రింటింగ్ చేయడం జరిగిందని కమిటీ పేర్కొం దన్నారు. ప్రోగ్రామింగ్ తప్పిదంతో 153 ఓడిలలో ముద్రణలో తప్పులు దొర్లాయని, ఈ తప్పిదాన్ని గుర్తించిన పరీక్షల విభాగం అధికారులు 27 ఓడిలను సంబంధిత విద్యార్థుల నుండి స్వాధీనం చేసుకుని ముద్రణా తప్పిదాలను సరిదిద్ది కొత్త ఓడి.లను అందజేసినట్లు తెలిపింద న్నారు. ఓడి.ల ముద్రణలో భాగంగా సంబంధిత ప్రోగ్రామర్లు వెరిఫికేషన్‌లో తదుపరి దశలను జాగ్రత్తగా చేపట్టకపోవడంతో ఈ తప్పిదం జరిగిందని, వెరిఫికేషన్ దశలో ప్రోగ్రామర్లు అప్రమత్తంగా వ్యవహరించినట్లయితే నిశిత ధ్రువీకరణ వలన ఇటువంటి సున్నితమైన సమస్యను నివారించవచ్చునని కమిటీ అభిప్రాయపడిందన్నారు. ఏసిఈ ఎసిసి కార్యాలయంలోని ధ్రువీకరణ బృందం కూడా ఈ తప్పిదాన్ని గుర్తించలేక పోయిందని పేర్కొందన్నారు. ఈ సంస్కరణల్లో భాగంగా యూనివర్శిటీ పరీక్షల విభాగంలోని ఆటోమేషన్ విభాగాన్ని బలోపేతం చేసేందుకు గాను గతంలో ఏసిఈ ఎస్‌ఎసిగా బాధ్యతలు నిర్వర్తించి ప్రస్తుతం యుసిఇకె సిఎస్‌ఈ విభాగం ప్రొఫెసర్‌గా ఉన్న డాక్టర్ డి.హరితను కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (పిజి, సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ సెల్-ఎస్‌సి)గా నియమించినట్లు రిజిస్ట్రార్ తెలిపారు. ఈ నేప థ్యంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (పిజి, సాఫ్ట్వేర్ డెవల ప్మెంట్ సెల్ - ఎసిసి)కు సహకరించేందుకు గాను పలు వురు అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (ఏసిఈ)లను, నాన్ టీచింగ్ సిబ్బందిని కూడా అంతర్గత బదిలీలు చేసినట్లు వివరించారు. సర్టిఫికెట్ల ముద్రణలో తప్పిదాలు జరగకుండా కేంద్రీకత డేటాబేస్‌ను పకడ్బందీగా నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టాలని కమిటీ సిఫార్సు చేసినట్లు రిజిస్ట్రార్ ఎల్. సుమలత తెలిపారు. ఓడిల ముద్రణలో ప్రత్యక్ష జోక్యాన్ని తగ్గించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని, ఇందులో భాగంగా ఓడిలను ప్రింటింగ్ ప్రాసెస్ చేయడానికి తగిన ఇంటర్ఫేసన్ ను రూపొందించడంతో పాటు ఎస్ డిసి వ్యవస్థను బలోపేతం చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని పేర్కొందన్నారు. ధ్రువపత్రాలు జారీ చేసిన తర్వాత వాటి స్కాన్ కాపీలను ప్రధాన సర్వర్లో నిక్షిప్తం చేసేలా సాఫ్ట్వేర్, హార్డ్వేరు అభివద్ధి చేయాలని సూచించిందన్నారు. ఒక ప్రోగ్రామర్ ఒరిజినల్ డిగ్రీ సర్టిఫికెట్లను ప్రింట్ చేసిన అనంతరం అన్ని ఎంట్రీలను మరొక ప్రోగ్రామర్ ద్వారా క్షుణ్ణంగా పరిశీలింపజేయాలన్నారు. అప్పుడు అన్ని ఎంట్రీలు సర్వర్ లో నిల్వ చేయబడిన తాత్కాలిక ధ్రువపత్రాల సాఫ్ట్ కాపీలతో ఖచ్చితంగా ధ్రువీకరించబడతాయన్నారు. సిబ్బంది సర్టిఫికెట్లను ధ్రువీకరించి పంపే ముందు, ఒరిజినల్ డిగ్రీల ముద్రణ అనంతరం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ క్షుణ్ణంగా పరిశీలించి సంతకం చేసిన తర్వాతనే ధ్రువపత్రాలను జారీ చేసేలా చర్యలు చేపట్టాలని సూచించిందన్నారు. ఒరిజినల్ డిగ్రీ సర్టిఫికెట్లు, డూప్లికేట్ సర్టిఫికెట్లో ఎటువంటి సవరణలకైనా ఇక నుండి యూనివర్శిటీ అధికారుల నుండి నోట్ ఫైల్ ఆమోదం పొంది సర్టిఫికెట్లను ముద్రించాలని కమిటీ సూచించినట్లు రిజిస్ట్రార్ ఎల్.సుమలత పేర్కొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి వినతి

ప్రజాశక్తి-కరప

కరప మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘానికి కమ్యూనిటీ హాలు కోసం ఎంఎల్ఎ కురసాల కన్నబాబుకి వినతిపత్రం అందించినట్లు సంఘం నాయ కులు తెలిపారు. బుధవారం మండల నాయి బ్రాహ్మణులు కాకినాడలోని రూరల్ వైసిపి క్యాంప్ కార్యాలయంలో ఎంఎల్ఎను కలిసి తమ సంఘం కార్యక్రమాల నిర్వహణకు స్థలం మంజూరు చేసి కమ్యూనిటీ హాలు నిర్మించి ఇప్పించవలసిందిగా వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. దీనిపై కన్నబాబు సానుకూలంగా స్పందించినట్లు సంఘం నాయ కులు తెలి పారు. కార్యక్రమంలో ఎం.విష్ణు చక్రం, కె.మహేష్ ఎఫ్.పవన్‌కుమార్, పి.నాగేశ్వరరావు, పి.దుర్గారావు, సిహెచ్.వెంకన్న బాబు, రామకృష్ణ పాల్గొన్నారు.

పారదర్శకతతో ఆయుష్మాన్ భారత్ సర్వే

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

ఆయుష్మాన్ భారత్ సర్వే వాలంటీర్లు పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని కాకినాడ డివిజనల్ డెవలప్మెంట్ అధికారి పి.నారాయణమూర్తి సూచించారు. బుధవారం గోర్స్ గ్రామం సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయ సర్వీసులను పెంచవలసిందిగా సూచించారు. అలాగే రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ గ్రామ రైతులతో ధాన్యం కొనుగోలుపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. రైతు భరోసా కేంద్రం ద్వారా ధాన్యం విక్రయాలు జరిపి రైతులు లాభాలు పొందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు.



రైతులకు సన్మానం చేస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

పొలంబడి రైతులకు సన్మానం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మండల వ్యవసాయ శాఖ గత 14 వారాలుగా నిర్వహించిన పొలంబడి కార్యక్రమానికి హాజరై మెలకువలు నేర్చుకున్న ఆరుగురు రైతులు కోరాడ అప్పలస్వామి, పెద్దిరెడ్డి వీరభద్రం, చందక శివ, శిడగం అప్పారావు సువర్ణ రాజు సామంతుల గోపాలకష్ణలను బుధవారం సన్మానించారు. ఎఒ బి.జ్యోతి మాట్లాడుతూ గత 14 వారాలుగా నిర్వహిస్తున్న పొలంబడి కార్యక్రమానికి హాజరై సేంద్రియ ఎరువుల తయారీ, మిత్ర శత్రు కీటకాల నిష్పత్తి సవివరంగా తెలుసుకోవడమే కాకుండా తోటి రైతులకు కూడా సహకరించినందుకు రైతులకు సన్మానం చేశామన్నారు. కార్యక్రమంలో ఎం పి ఓ చక్ర ప్రకతి వ్యవసాయ సిబ్బంది నాగేశ్వరరావు, లక్ష్మి, ముధర యేసుబాబు రాజారత్నం రైతులు ఉన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - తాళ్లరేవు

స్థానిక పైడా కళాశాలలో విద్యార్థులకు కోరంగి ఎస్.ఐ. పి శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు ర్యాగింగ్ చట్టం, ఈవ్ టీజింగ్, మాధవక మాదకద్రవ్యాలు దుర్వినియోగం వంటి అంశాలపై ఎస్ఐ వివరించారు. సదస్సులలో అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నంబర్ 14400 (ఎ.సి.బి.), స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో టోల్ ఫ్రీ నంబర్ 14500 (ఎస్.ఈ.బి.), డయల్ 1930 (సైబర్ క్రైమ్), 112 , దిశకు సంబంధించిన గోడ పత్రికలను ప్రదర్శించి, ఈ నెంబర్ల ఉపయోగం గురించి తెలియజేశారు.



బాధితులకు సహాయం చేస్తున్న సర్పంచ్

అగ్ని ప్రమాద బాధితులకు సర్పంచ్ సాయం

ప్రజాశక్తి - కాజులూరు

మండలంలోని బంధనపూడి శివారు మొగలిపాలెంలో మంగళ వారం జరిగిన అగ్ని ప్రమాదంలో తాడి వరలక్ష్మికి చెందిన తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. బుధవారం సర్పంచ్ డేగల తిరుమల వేణి సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించి నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు, ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయలు అందించారు.

బాల్య వివాహాలకు ముగింపు పలుకుదాం

ప్రజాశక్తి - ఆలమూరు

బాల్య వివాహాలకు సమిష్టి కషితో ముగింపు పలుకుదామని వైసిపి మండల కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ అన్నారు. సిడిపిఒ ఎ.గజలక్ష్మి ఆదేశాల మేరకు చెముడులంక సచివాలయంలో బాల్య వివాహలపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల అనేక రకాల ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. వారిలో ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలకు ఉపక్రమిస్తే తమ దృష్టికి తీసుకొస్తే వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దొండపాటి చంటి, కార్యదర్శి యు.రేణుక, ఐసిడిఎస్ సూపర్ వైజర్ వరలక్ష్మి, అంగన్‌వాడీలు, ఆశాలు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి - మండపేట

స్థానిక గొల్లపుంత కాలనీలోని వివాహిత ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు తొండంగి మురళి అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం చిడిపాలెం పంచాయతీ పరిధిలోని సింగ వరానికి చెందిన కుమారి(30)ని వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు. వ్యవసాయ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మంగళవారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో కుమారి తన కుమార్తెలను పాఠశాలకు పంపి తలు పులు వేసుకుని ఫ్యాన్ ఉరి వేసుకుంది. 11 గంటల సమయంలో చుట్టుపక్కల వారు పిలిచినా పలుకకపోవడంతో బంధువులు, భర్త, బంధువులు తలుపులు పగల కొట్టి చూడగా ఫ్యాన్‌కు చున్నీతో ఉరేసుకుని ఉంది. ఆమె తండ్రి మురుకుర్తి నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

మృతి కేసులో వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - గండేపల్లి

విద్యుత్ వైర్లు తగిలి వ్యక్తి మృతి చెందిన కేసులో పరారీలో ఉన్న మూడవ నిందితుడు రామయ్య పాలెం గ్రామస్తుడైన మైలవరపు శ్రీను బుధవారం మధ్యాహ్నం రామయ పాలెం గ్రామ శివారుణ అతని పొలం వద్ద గల మకంలో ఉన్నాడన్న సమాచారం అందు కున్న జగ్గంపేట సిఐ బి సూర్య అప్పారావు ఎస్ఐ వై.గణేష్ కుమార్ మధ్యవర్తుల సమక్షంలో మైలవరపు శీనును అరెస్టు చేసి అతను వద్ద నుండి నాటు తుపాకీ, తుపాకీలో వాడే మందు గుండు సామగ్రి గల చేతి సంచిని, టార్చ్ లైట్, ఆ రోజు చని పోయిన కొక్కెర సురేష్‌బాబుకు సంబంధించిన సెల్ ఫోను, హొండా ఫైన్ మోటార్ సైకిల్... స్వాధీనపర్చుకున్నారు.. రిమాండ్ నిమిత్తం గురువారం కోర్టుకు హాజరు పరచనున్నట్లు ఎస్ఐ గణేష్‌కుమార్ తెలిపారు.

మద్యం విక్రేత అరెస్టు

ప్రజాశక్తి - కాజులూరు

యానం నుండి అక్రమంగా మద్యం తీసు కొచ్చి విక్రయిస్తున్న దుర్యోధనుల మంగా యమ్మను అరెస్టు చేసినట్లు తాళ్ళరేవు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జె.వి.భవాని తెలిపారు. బుధ వారం కొత్త మంజేరు గ్రామానికి మంగాయమ్మ యానం నుండి 36 మద్యం క్వార్టర్ బాటిళ్లను తీసు కొచ్చి విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకు న్నా మన్నారు. ఆమెను గురువారం కోర్టులో హాజరు పరచనున్నట్లు ఆమె తెలిపారు.

భీమేశ్వరాలయంలో 10 వేల మందికి అన్నదానం

ప్రజాశక్తి -సామర్లకోట

స్థానిక పంచారామ క్షేత్రమైన భీమేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం ఆఖరి రోజు అయిన బుధవారం ఆలయ ఇఒ డి నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో దీపారాధన సంఘం సభ్యులు సుమారు పదివేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమాన్ని రాష్ట్ర కార్మిక సంఘం నాయకులు సుబ్బారావు ప్రారంభించారు. జిల్లా నుంచి వచ్చిన ప్రజలు అన్నదానంలో పాల్గొన్నారు.

కుక్కల దాడుల్లో 8 మందికి గాయాలు

గోపాలపురం : కుక్కల దాడుల్లో ఒకేరోజు ఎనిమిది మంది గాయపడ్డారు. మండలంలోని వేళ్లచింతలగూడెం, చిట్యాల, గోపాలపురం, పెద్దాపురం, గుడ్డిగూడెంలో 8 మంది గాయపడ్డారు. వీరిలో ఇద్దరిని పిచ్చి కుక్కలు గాయపరిచాయి. వీరికి గోపాలపురం సిహెచ్‌సిలో వ్యాక్సిన్ వేసినట్లు తెలిపారు. నవంబర్ నెలలో ఇప్పటివరకు 39 మంది కుక్కల దాడుల్లో గాయపడ్డారు. కుక్కలను అరికట్టాలని ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోవట్లేదని పలువురు వాపోయారు.

పాఠ్యపుస్తకాలు వెంటనే ఇవ్వాలి

నిడదవోలు : జూనియర్ కళాశాల విద్యార్థులకు వెంటనే టెక్స్ట్ బుక్స్ ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. బుధవారం నిడదవోలు పట్టణంలోని రవీంద్రభారతి స్కూల్ ఆవరణలో కె.రాజ్ కిరణ్ అధ్యక్షతన నిర్వహించిన మండల మహాసభలో జిల్లా ఉపాధ్యక్షులు డి.అశోక్ కుమార్ మాట్లాడారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలు గడుస్తున్నప్పటికీ టెక్స్ట్ బుక్స్ ఇవ్వకపోవడం దారుణమన్నారు. టెక్స్ట్ బుక్స్ లేకుండా విద్యార్థులు ఎలా చదువుకుంటారని ప్రశ్నించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

గైట్‌లో 18వ ఎన్‌సిసి యూనిట్ ప్రారంభం

రాజానగరం : రాజానగరంలోని గైట్ ఇంజనీరింగ్ కళాశాల్లో ఎన్‌సిసి బెటాలియన్ యూనిట్ బుధవారం ప్రారంభమైంది. కాకినాడ గ్రూప్ కమాండర్ కల్నల్ ఎకె.రిషి ముఖ్యఅతిథిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ కె.శశికిరణ్‌వర్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో కల్నల్ రిషి మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న మన దేశానికి ఎన్‌సిసి ముఖ్య సంపద వంటిది అన్నారు. కళాశాల ఎండి శశికిరణ్ వర్మ, కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ వివేక్ సావన్‌గౌడర్, వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్‌విఎస్.మూర్తి, ఎన్.లీలావతి పాల్గొన్నారు.

చీకట్లో జేగురుపాడు, కడియపుసావరం గ్రామాలు

కడియం : మండలంలోని జేగురుపాడు, కడియపుసావరం గ్రామాలు చీకట్లో ఉన్నాయి. బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి ఇప్పటివరకు కూడా విద్యుత్తు లేకపోవడంతో గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేమగిరి సబ్ స్టేషన్ పరిధిలోని ఈ రెండు గ్రామాల్లో విద్యుత్ నిరంతరం కోతలు విధించడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ లైన్లు సరి చేసే నెపంతో గంటల తరబడి విద్యుత్తును ఇవ్వకపోవడంతో నిరసన వ్యక్తం చేస్తున్నారు. జేగురుపాడు సర్పంచ్ యాదల స్టాలిన్ ఈ సమస్యను విద్యుత్ డిఇ శామ్యూల్ దృష్టికి తీసుకెళ్లారు.

90 శాతం పింఛన్ల వెరిఫికేషన్ పూర్తి

రాజోలు : రాజోలు మండల పరిషపరిషత్ పరిధిలో 22 గ్రామ సచివాలయాల్లో 1,098 డిజేబుల్ పెన్షన్లకు 90శాతం(970) వెరిఫికేషన్ పూర్తయ్యిందని ఎంపిడిఒ కుమార్ తెలిపారు. బుధవారం సోంపల్లిఓ ఎంపిడిఒ వీటిని తనిఖీ చేవారు. లబ్ధిదారులు సదరన్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు తదితర ముఖ్య వివరాలను వెరిఫికేషన్ సిబ్బందికి చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శ్రీనివాస్, కార్యదర్శి రజనీ, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

చిన్నారులతో పనులు చేయించడం నేరం

రామచంద్రపురం : చిన్నారులతో పనులు చేయించడం నేరమని లేబర్ అధికారి కార్తీక్ అన్నారు. బుధవారం పట్టణంలోని పలు దుకాణాల్లో ఆయన తనిఖీలు నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బాల కార్మికుల కోసం ఈ తనిఖీలు చేపట్టామన్నారు. దుకాణాల్లో బాలలతో పనులు చేయించుకుంటే సంబంధిత షాపుల యజమానులపై బాలల కార్మిక చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బాలకార్మిక చట్టం ప్రకారం సంబంధిత యజమానులకు రూ.50 వేలు జరిమానా, లేదా ఏడాది జైలు శిక్ష విధిస్తారన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో సృజనాత్మకత

ప్రజాశక్తి-కడియం

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా వెలుగు చూస్తుందని వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాలబాబు అన్నారు. కడియం ఉన్నత పాఠశాలలో హెచ్ఎం టి.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను గిరజాల బాబు, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఎస్.లక్ష్మి, శాంతి కపోతాలను ఎగరవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరజాల బాబు మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలతో శాస్త్రీయ, కృకృథం, కృజనాత్మకత అభివృద్ధి చెందుతాయని చెప్పారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. నిత్య జీవితంలో ఉపయోగపడే ప్రాజెక్టులను తయారు చేసేలా ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించాలన్నారు. చక్కటి అంశాలను ప్రదర్శించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిలకపాడులో ఫ్యామిలీ ఫిజీషియన్

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం బుధవారం చిలకపాడులో నిర్వహించారు. వేలివెన్ను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్, 104 వాహన డాక్టర్ వెంకటేశ్వర్లు ఒక క్షయ వ్యాధిగ్రస్తునికి, ఒక బాలింత, నలుగురు గర్భిణులకు 28 మంది బిపి డయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మందులు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పి.బ్యూలా జాయ్, ఎఎన్ఎం, బి.సునీత, ఎ.విజయ్ కుమార్, సూపర్‌వైజర్ జె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రతిభ పరీక్షల్లో భాష్యం విద్యార్థుల హవా

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లిలోని భాష్యం స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ప్రతిభ పరీక్షల్లో ప్రథమ ర్యాంకు సాధించారని స్కూల్ ప్రిన్సిపల్ పి.పేరయ్య నాయుడు తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి వేణుగోపాలాచారి ప్రశంసాపత్రం, నగదు బహుమతి అందజేశారని తెలిపారు. పదో తరగతి విద్యార్థిని, ముళ్లపూడి జయ వర్ధిని జిల్లా ప్రథమ ర్యాంకు సాధించగా పదవ తరగతి విద్యార్థిని గేలం సత్యనాగ సాహితి ద్వితీయ స్థానం సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ప్రతిభ చూపిన విద్యార్థులను భాష్యం స్కూల్ జోనల్ ఇంచార్జ్ డిఎన్.సత్యనారాయణ ఛాంప్స్ ప్రిన్సిపల్ షబానా, ఉపాధ్యాయులు అభినందించారు.

వాలంటీర్ శ్రీహరికి అవార్డు

ప్రజాశక్తి-రాజోలు

రాజోలు మండలానికి చెందిన పొన్నమండ వాలంటీర్ చెల్లంగి శ్రీహరి ఆపదమిత్ర శిక్షణలో ప్రతిభ కనబర్చి బెస్ట్ వాలంటీర్ అవార్డును దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా రాజోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిడిఒ ఇసుకపట్ల ఇమ్మానుయేల్‌కుమార్ వాలంటీర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజబాబు, ప్రవీణ, శ్రీకాంత్, గెడ్డం కిరణ్ పాల్గొన్నారు.

బాలుర వసతి గృహంలో తనిఖీలు

ప్రజాశక్తి- గోకవరం

మండల కేంద్రమైన గోకవరం ఎస్‌సి బాలుర వసతి గృహాన్ని బుధవారం ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు, ఎంపిడిఒ కెవిఎస్.మూర్తి సందర్శించారు. ఈ సందర్భంగా బాలురు ఉండే వసతులు గదులను పరిశీలించారు బాత్రూములు మరుగుదొడ్లు పరిశీలించారు. అపరిశుభ్రంగా ఉండటంతో వసతి గృహం సిబ్బందిపై ఆగ్రహించారు. ఎంపిటిసి తోలేటి రమ్య శ్రీ ప్రసాద్ పాల్గొన్నారు.

జడ్‌పి పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి- దేవరపల్లి

స్థానిక ఎఎస్ఎన్ఆర్ జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్ఎం బి.శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సైన్స్‌కు సంబంధించిన రకరకాల నమూనాలను ప్రదర్శించారు. పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ ప్రస్తుతం పాఠశాల స్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నామని, ఫిబ్రవరిలో నిర్వహించే జాతీయ సైన్స్ దినోత్సవం కోసం మండల స్థాయిలో, జిల్లాస్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తారని, దానికి విద్యార్థులను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శంకరుడు, రమణ, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ జెట్టియ్య పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు డైరెక్టర్గా షేక్ బాషా

ప్రజాశక్తి -ధవళేశ్వరం

ధవళేశ్వరానికి చెందిన షేక్ బాషాను వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్‌గా నియమించడం పట్ల జిల్లా నాయకులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని బాషా తెలిపారు.

స్విమ్మింగ్ పోటీలకు కలవలపల్లి విద్యార్థి

ప్రజాశక్తి-చాగల్లు

రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో మండలంలో కలవలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మండపాటి రాకేష్ అండర్ 14 బాలుర విభాగంలో రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం ముత్యాల వివిఎస్.లక్ష్మీనారాయణ తెలిపారు. కోచింగ్ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు కొయ్య గంగాధర్ రావు, విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.

అభివృద్ధి పథంలో గుమ్మిలేరు

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని గుమ్మిలేరు అభివృద్ధి పథంలో ముందంజలో ఉందని ఎంపిపి తోరాటి లక్ష్మణరావు అన్నారు. సర్పంచ్ గుణ్ణం రాంబాబు ఆధ్వర్యంలో పంచాయతీ విశ్రాంతి భవనం, హెల్త్ సెంటర్‌లను నూతనంగా ఏర్పాటు చేశారు. వీటిని ఎంపిపి బుధవారం ప్రారంభించి మాట్లాడారు. ఈ వైద్యాధికారి ఆర్.సుదర్శన్‌బాబు, మాజీ ఎంపిపి తోరాటి రాంబాబు, వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, ఎంపిటిసి రమేష్‌చౌదరి పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ పోటీలకు శ్రీసత్య

ప్రజాశక్తి - ఐ.పోలవరం

రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఐ.పోలవరం విద్యార్థిని ఎంపికైంది. జడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన ఉద్దిన యువశ్రీసత్య పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చింది. అండర్-14 బాలికల విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా విద్యార్థినిని సర్పంచ్ దంతలూరి రాఘవరాజు, విత్తనాల శ్రీనివాసరావు, రేవు సొరెడ్డి, హెచ్ఎం సురేష్‌బాబు, గ్రామపెద్దలు, పీడీ మూర్తి అభినందించారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ప్రత్తిపాడు

FDIA 493/2019 in O.S. No. 140/2007

బిట్వీన్:

గుంటబోయిన అప్పలరాజు & అదర్స్ -పిటీషనర్స్

మరియు

గుంటబోయిన నాగరాజు (died) & అదర్స్ -రెస్పాండెంట్స్

పై నంబరు కేసులో రెస్పాండెంట్స్ 1. మొల్లి మాణిక్యం అనే పద్మ, W/o. లేటు అప్పారావు, 2. పెండెల నారాయణరావు, S/o. లేటు అప్పారావు, 3. బుంగా నారాయణమ్మ, W/o. నాగరాజు, 4. బుంగా చక్రం, W/o. నూకరాజు, 5. గింజాల సత్యవతి, W/o. సత్తిబాబు, 6. ఉర్లంకల సత్యనారాయణ, S/o. చెన్నయ్య (11, 13, 14, 15, 16, 18 రెస్పాండెంట్స్)లకు పై కేసులో కోర్టు నుండి నోటీసులు ఎన్నిసార్లు పంపినా తీసుకొనకుండా కాలయాపన చేస్తున్నారు. కావున పైన పేర్కొన్న రెస్పాండెంట్స్ హాజరుకు శ్రీయుత కోర్టు వారు ది. 23-12-2022వ తేదీన వాయిదా వేసినారు. 11, 13, 14, 15, 16, 18 రెస్పాండెంట్స్ అయిన మీరందరూ **ది. 23-12-2022వ తేదీన ఉదయం 10.30 గంటలకు** గౌరవనీయ ప్రత్తిపాడు కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్నచో తెలియజేసుకోవలెనని, లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానించబడునని కోర్టు వారి ఆర్డర్‌పై తెలియజేయడమైనది.

బుగత వెంకట శివన్నారాయణ
న్యాయవాది, డో.నెం. 9-4
ప్రత్తిపాడు, సెల్: 9849064436

దావా సమను ప్రకటన

మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి సముఖమునకు

O.S. No. 286/2021

వాది: కొంచెర్ల సన్యాసిరావు

ప్రతివాదులు: కర్రి పుష్ప, వగైరాలు

1వ ప్రతివాది: కర్రి పుష్ప, W/o. late శ్రీను, గృహిణి, డో.నెం. 8-1-66, బొమ్మల గుడి వీధి, పాత పెద్దాపురం, పెద్దాపురం (ప్రస్తుతం నివాసం ఫ్లాట్ నెం. SF-5, బ్లాక్ నెం. 70, NTR నగర్, జగ్గంపేట రోడ్, పెద్దాపురం)

2వ ప్రతివాది: కర్రి ధర్మ మోహిత్, S/o. late శ్రీను, విద్యార్థి, డో.నెం. 8-1-66, బొమ్మల గుడి వీధి, పాత పెద్దాపురం, పెద్దాపురం (ప్రస్తుతం నివాసం ఫ్లాట్ నెం. SF-5, బ్లాక్ నెం. 70, NTR నగర్, జగ్గంపేట రోడ్, పెద్దాపురం)

(రెండవ ప్రతివాది మైనర్ అయినందున ఆమెకు ఒకటవ ప్రతివాది తల్లి మరియు సంరక్షకురాలు అయి యున్నది)

పై నెంబరు దావా పరిహారం నిమిత్తం మీపయిన వాది అను వారు పై కోర్టులో దావా దాఖలు చేసినందున అందుకు ఆక్షేపణలు తెలియచేయుటకు మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 15-12-2022వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియచేయడమైనది.

వాది తరపున అడ్వకేట్
చావలి కృష్ణారావు, అడ్వకేట్
డో.నెం.9-1-32, ప్లీడర్ల వీధి, పెద్దాపురం